క్లుప్తంగా

ఘనంగా శ్రీరాముడి పట్టాభిషేకం



పూజలు చేస్తున్న జెడ్పీటీసీ అన్నపూర్ణ

నరసన్నపేట: స్థానిక దేశవానిపేటలో గల కోదండరామాలయంలో శనివారం సీతారాముల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, మాజీ జెడ్పీటీసీ చింతు రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దేశవానిపేటకు చెందిన చింతు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలసలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఆమదాలవలస రూరల్: మండలంలోని కొత్తవలస గ్రామంలో గల కోదండరామ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు నిర్వహించడంతో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, పూజలు నిర్వహించి అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



నారాయణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాహుల్

కొత్తూరు: మండలంలోని కుంటిభద్రకు చెందిన దార నారాయణమ్మ రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో వైద్యం పొందుతుంది. గ్రామ వలంటీర్ పాలక రాహుల్ 60 కిలో మీటర్లు ప్రయాణించి ఆమెకు ఆదివారం వృద్ధాప్య పింఛన్‌ను అందజేశారు. వలంటీర్‌ను సర్పంచ్ అగతమూడి పావని, వైస్సార్ సీపీ సీనియర్ నాయకుడు అగతమూడి రంజిత్ అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ



గోగుల విజయలక్ష్మిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: కొత్తూరుకు చెందిన హిరమండలం ఏఎంసీ చైర్‌పర్సన్ గోగుల మాధవి అత్త గోగుల విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడటంతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను విజయలక్ష్మి కుమారుడు వరప్రసాదరావును అడిగి తెలుసుకున్నారు. వైస్సార్‌సీపీ నాయకులు పడాల లక్ష్మణరావు, కిరణ్‌కుమార్, చింతాడ సూర్యనారాయణ, లోతుగెడ్డ తిరుపతిరావు, గండివలస ఆనంద, రత్నకుమారి, మహాలక్ష్మి, పంకజదాస్, సాధుబాబు, బూర్లె శ్రీనివాసరావు, వనుము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి పనులు



ఓండ్రుజ్వాల రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: మండలంలోని అలికాం–బత్తిలి (ఏబీ) రోడ్డు నుంచి ఓండ్రుజ్వాల వరకు గిరిజన గ్రామాలకు వెళ్లే రోడ్డు మరమ్మతు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గత కొన్నేళ్లుగా గోతులతో ఉన్న రోడ్డు పనులు చేస్తుండటంతో కరకవలస, ఓండ్రుజ్వాల, బాలేరు, వలస, కడగండి, భూచెంద్రి తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ పాగిరి అర్జునరావు చెప్పారు. ఈ రోడ్డు మరమ్మతు పనులకు రూ.18 లక్షల నిధులు విడుదల అయ్యాయని ఆర్‌అండ్‌బీ ఏఈ కిరణ్ తెలిపారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు

ఆమదాలవలస రూరల్: ప్రకృతి వ్యవసాయ సాగుతోనే అధిక దిగుబడులు సాధించగలమని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి అన్నారు. మండలంలో నిమ్మతొర్లాడ గ్రామంలో రైతులతో సామూహికంగా జీవామృతాన్ని శనివారం తయారుచేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరకు పంట కోసం జీవామృతాన్ని తయారుచేసుకోవడం వలన నేలసారవంతంగా మారి దిగుబడులు వస్తాయని సూచించారు. ప్రతీ వారం రోజులకు ఒకసారి ఎకరాకు 200 లీటర్ల జీవామృతాన్ని పిచికారీ చేసుకోవాలన్నారు. సిబ్బంది మల్లేష్, తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్

జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు, హిరమండలం మండలాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నరసన్నపేట, ఆమదాలవలస నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి, నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గతంలో టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం చూసి వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. పలుచోట్ల జగనన్నే మా భవిష్యత్తు కిట్లు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: అల్లాడలో జగనన్న కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: దొంకలపర్తలో సంక్షేమ పథకాల లబ్ధి బ్రోచర్లను అందజేస్తున్న జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు



సరుబుజ్జిలి: మతలబుపేట గ్రామ సచివాలయంలో జగనన్న కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: తొగరాం గ్రామ సచివాలయంలో కిట్లు పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి



ఆమదాలవలస రూరల్: తొగరాం గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం



ఎల్.ఎన్.పేట: గొట్టిపల్లిలో బ్రోచర్లు అందజేస్తున్న మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు



నరసన్నపేట: వీఎన్‌పురంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: అవలింగిలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్ అతికిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: హిరమండలంలో లబ్ధిదారుడి ఇంటి గోడకు జగనన్న స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: తండ్యాంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గడపగడపలో సంతోషం

- స్పీకర్ తమ్మినేని సీతారాం



లక్ష్ముడిపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: గ్రామాల్లో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు లక్ష్ముడిపేట గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వారికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ పాలన కొనసాగుతోందన్నారు. ప్రతిఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకుంటూ ఆనందంగా జీవనం సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పి ప్రజా సంక్షేపథకాల్లో చేతివాటం చూపించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అలాంటి వ్యవస్థకు స్వస్తి చెప్పి లబ్ధిదారుడి అకౌంట్‌కే పథకాల మొత్తం వేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో అధికారులు ఉంటున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సచివాలయాల కోఆర్డినేటర్ ఎ.ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దుంపల చిరంజీవిరావు, డి.శ్యామలరావు, మామిడి ప్రభాకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దుంపల శ్రీను, బగాది రమణమూర్తి, ఎన్ని గోవిందరావు, మెట్ట చక్రధరరావు, సాదు చిరంజీవిరావు, బొడ్డేపల్లిరాజు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీవి శవ రాజకీయాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పొందూరు: మండలంలోని వీఆర్ గూడెం అక్రమ గ్రావెల్ క్వారీలో ఇటీవల జరిగిన సంఘటనలో మృతదేహాన్ని మాయం చేయాలని ప్రయత్నించి దొరికపోయిన టీడీపీ నాయకులు శవ రాజకీయాలను చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి ఆరోపించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం విలేకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. స్పీకర్ తమ్మినేని సీతారాంను విమర్శించే హక్కు టీడీపీ నాయకులు లేదన్నారు. కార్మికుల, ప్రజా ప్రయోజనాలను పక్కన బెట్టి.. టీడీపీ నాయకులే అక్రమంగా దందాలు చేస్తూ ఆస్తులు కూడగట్టుకుంటున్నారన్నారు. అక్రమ గ్రావెల్ క్వారీలో ఉన్నవారంతా టీడీపీకి వారు కాదా అని ప్రశ్నించారు. అక్కడ క్రషర్‌కు, క్వారీకి సంబంధం లేదని రవికుమార్ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలోనే ఆప్కో సంస్థకు అనుమతులు ఇచ్చి గ్రావెల్ పనులు చేయించారని, అనుమతులు ముగిసిన తర్వాత కూడా అధికారుల అండదండలతో క్వారీ పనులు చేశారన్నారు. ఏఎంసీ చైర్మన్ సునీల్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మడపాంలో టీకాలను పరిశీలిస్తున్న లక్ష్మీతులసి

నరసన్నపేట: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చిన్నారులకు క్రమం తప్పకుండా వేస్తున్న వ్యాధి నిరోధక టీకాల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు డీఎంహెచ్‌ఓ లక్ష్మీతులసి అన్నారు. మండలంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును మడపాం, తామరాపల్లిల్లో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేదీల వారిగా ప్రతీ చిన్నారికి టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున వ్యాక్సిన్ల శీతలీకరణ సామర్థ్యం దెబ్బతినకుండా సిబ్బంది చూసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. గర్భిణులకు ఐరెన్, పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, వాటిని వినియోగిస్తున్న తీరును కార్యకర్తలను ప్రశ్నించి తెలుసుకున్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్, ఏఎన్‌ఎం శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

జలుమూరు: వేసవి దృష్ట్యా వ్యాధి నిరోధక టీకాలపై అప్రమత్తంగా ఉండాలని, సార్వత్రిక టీకాల కార్యక్రమంలో భాగంగా వాటిని శీతలీకరణ నిర్వహణ చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ లక్ష్మీతులసి అన్నారు. చల్లవానిపేట సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులకు అందిస్తున్న టీకాలు పంపిణీలో పాల్గొనిమాట్లాడారు. ఐరిన్ మాత్రల పంపిణీ సక్రమంగా జరగాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తిచేయండి



పైపులైన్ పనులు పరిశీలిస్తున్న ఏఈ, సర్పంచ్

నరసన్నపేట: మేజరు పంచాయతీ పరిధిలోని శివనగర్ కాలనీ వద్ద గడ్డెయ్య చెరువుకు నీరు సక్రమంగా అందించేందుకు వీలుగా చేపడుతున్న పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయభాస్కర్ అన్నారు. దేశవానిపేట పశువుల ఆస్పత్రి వద్ద జరుగుతున్న పైప్‌లైన్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉందని, చెరువులో తొందరగా నీరు నింపితే స్థానికులు సేదదీరేందుకు అవకాశం ఉంటుందన్నారు. పనులు త్వరగా పూర్తిచేయాలని సర్పంచ్ బూరల్లి శంకర్‌కు సూచించారు. మూడు రోజుల్లో పనులు పూర్తిచేస్తామని సర్పంచ్ తెలిపారు. పనులు నిబంధనల మేరకు నాణ్యతగా ఉండాలని ఏఈ సూచించారు.

నవధాన్యాల కిట్లు సిద్ధం



ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారు చేసిన నవధాన్యాల కిట్లు

కొత్తూరు: ఖరీఫ్‌లో సాగుకు ముందు నవధాన్యాలు సాగు చేయడంతో వరికి పచ్చిరొట్ట ఎరువు కింద వాడుకోవడంతోపాటు తోట కూర, గోంగూరలుగా వినియోగించుకోవచ్చునని ప్రకృతి వ్యవసాయం కొత్తూరు సబ్ డివిజన్ ఏడీఏ బాబాజీ అన్నారు. కొత్తూరులో నవధాన్యాల కిట్లును ఆదివారం తయారుచేశారు. ఆకుకూరలు, పప్పు దినుసుల చిరుధాన్యాలు, సుగంధ ద్రవాలతోపాటు 9 రకాల విత్తనాలను కలిపి 11 కిలోల బరువున్న కిట్లును తయారు చేసినట్లు బాబాజీ తెలిపారు. రూ. 1050లకు అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఈ కిట్లు అమ్మకం చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై నిఘా

కొత్తూరు: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు మండలాలైన కొత్తూరు, హిరమండలం మండలాల్లో ఒడిశాకు చెందిన మద్యం, సారా అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేసినట్లు స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు తెలిపారు. కొత్తూరులో శనివారం మాట్లాడుతూ.. కొత్తూరు సర్కిల్ పరిధిలోని కొత్తూరు, హిరమండలం మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నాటు సారా వంటలు జోరుగా సాగుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సారా వంట పొయ్యలపై దాడి చేసి వేలాది లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు చెప్పారు. రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అనుమతికి మంచి రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో సారా, మద్యం అక్రమంగా విక్రయిస్తే నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

14న టాలెంట్ టెస్ట్

హిరమండలం: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న మండలంలోని రెల్లివలస ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు కె.సింహాచలం, ఎస్.వెంకటరావు, వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5, 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను ఉదయం 9 నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గణితం, తెలుగు, ఆంగ్లం, ఈవీఎస్, జీకేపై 50 మార్కులకు బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోగా పేరును నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9347602574 నంబర్‌కు, రెల్లివలస పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

132 మందికి వైద్య పరీక్షలు



పాతపట్నంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రీధర్

పాతపట్నం: పాతపట్నం మండల కేంద్రంలోని సచివాలయం–2 వద్ద బైదలాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 132 మందికి వైద్యుడు ఐ.శ్రీధర్ వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాబూరావు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏసు లోక రక్షకుడు



ర్యాలీని ప్రారంభిస్తున్న క్రైస్తవ సంఘ నాయకులు

ఆమదాలవలస: లోక రక్షకుడిగా నిలిచి అందరిని కాపాడేందుకు ఏసు ప్రభువు భూమిపై అవతరించారని నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రసిడెంట్ జార్జ్ ముల్లర్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ, మండల పాస్టర్ ఫెలోషిప్ ద్వారా రన్ ఫర్ జీసస్ పునరుద్ధాన కార్యక్రమాన్ని పట్టణంలో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ జంక్షన్ ఓవర్ బ్రిడ్జ్ దగ్గర నుంచి కృష్ణాపురం జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్‌సీపీ సచివాలయ కో ఆర్డినేటర్ ఎ.ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ జె.కె.వెంకుబాబు, ఆమదాలవలస ఎస్‌ఐ వై.కృష్ణ జండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ జి.కృపావరం, గౌరవ అధ్యక్షుడు ఆర్.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పునరుద్ధాన ప్రేయర్

ఆమదాలవలస పట్టణంలో హౌస్‌ఆఫ్ ప్రేయర్‌లో పునరుద్ధాన ప్రేయర్ ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ శామ్యూల్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలో పునరుద్ధాన సువార్త ర్యాలీ చేపట్టారు. రోటరీ క్లబ్ గవర్నర్ జె.కె. వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, సంఘ సంస్కర్త డాక్టర్ పి.తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అరసవల్లి: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జెడ్పీటీసీలు పలు సమస్యలు ప్రస్తావించారు.

- ఉపాధి పనులు సక్రమంగా జరగడం లేదని.. ఫీల్డ్‌స్టాఫ్ తప్పుడు లెక్కలు చూపించి డబ్బులు తినేస్తున్నారంటూ నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి ఆరోపించారు. జల్‌జీవన్ మిషన్ కుళాయిల పనుల టెండర్లు ఎప్పుడు వేస్తారో అధికారులు చెప్పాలని నిలదీశారు.
- పాతపట్నంలో 2019లో అగ్రిమెంట్ చేసిన పీఆర్ రోడ్లు ఇంతవరకు నిర్మించలేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అలాగే వచ్చే నెల 21న పాతపట్నంలో అమ్మవారి సంబరాలు జరుగుతాయని, మంచినీటి పైపులు వెంటనే వేయించాలని పాతపట్నం జెడ్పీటీసీ లింగాల ఉషారాణి కోరారు.
- కొత్త పంచాయతీలుగా ఏర్పడిన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు ప్రవేశ పెట్టాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని బూర్జ జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు అధికారులను విన్నవించారు.
- వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం ఇంకా 40 శాతం అర్హులకు అందలేదని, అప్పట్లో నిర్వాసితుల్లో కొందరు ఉద్యోగాలకు వెళ్లడంతో ఇప్పుడు వాళ్లకి పరిహారం ఇవ్వలేమని అధికారులు చెబుతున్నారని.. ఇది దారుణమంటూ హిరమండలం టీడీపీ జెడ్పీటీసీ పాగిరి బుచ్చిబాబు ఆరోపించారు.

నీలమణిదుర్గ ఉత్సవాలకు విరాళం



నీలమణిదుర్గ ఆలయంలో ఉత్సవ కమిటీకి విరాళాలు అందిస్తున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం గ్రామ దేవత నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు మే 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులకు పలువురు గ్రామస్తులు శనివారం విరాళాలు అందించారు. దేవశెట్టి వెంకటరమణ, శాసనపూరి అశోక్, నల్లి రాజారావులు రూ.50 వేలు, డాక్టర్ వేణుగోపాల్ రూ.40 వేలు, లింగాల మధుబాబు రూ.25 వేలు అందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.